01 | 30 ఆదివారం ఆగస్టు 2026 | నీలగిరి వార్త

నీలగిరి వార్త

మన కోసం మన వార్త



లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ కోసం

ముమ్మర గాలింపు...

- నేపాల్ వరదల్లో మరో విషాదం
- ఆచూకీ లేని ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సిఇవో

న్యూఢిల్లీ,ఆగస్ట్29నీలగిరి వార్త.

నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. కాగా.. నేపాల్–చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి.

...మిగతా 2 లో...

నేపాల్ జల ప్రళయం: ప్రాణాలతో బయటపడ్డ భారతీయుల కన్నీటి గాథలు ఇవిగో!

- నేపాల్ వరద బీభత్సం నుంచి బయటపడ్డ భారతీయులు
- ఆ భయానక క్షణాలను వివరిస్తూ కన్నీటి పర్యంతం
- చెట్టుపై గంటల తరబడి తలదాచుకుని ప్రాణాలు కాపాడుకున్న మహిళ
- కళ్ల ముందే వరదలో కొట్టుకుపోయిన కుటుంబ సభ్యులు
- సహాయం అందించిన ప్రభుత్వాలకు బాధితుల కృతజ్ఞతలు

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదల నుంచి ప్రాణాలతో బయటపడి స్వదేశానికి చేరుకున్న భారతీయులు, ఆ భయానక అనుభవాలను గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.



సర్ ప్రక్రియ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి...



92.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ

హైదరాబాద్,ఆగస్ట్29నీలగిరి వార్త.:

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌ఓలను నియమించాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. ఎఫ్ఆఐ పక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

- ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్29నీలగిరి వార్త.

ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జి యోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగ స్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి.





- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడిక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు

నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

సిద్దిపేట,ఆగస్ట్29నీలగిరి వార్త.:

పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ...మిగతా 2 లో...

రేవంత్ రెడ్డి భాషపై ఎథిక్స్ కమిటీలో చర్చించాలి: వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్

- అసెంబ్లీలో రేవంత్ వాడుతున్న భాషపై ఎథిక్స్ కమిటీలో విచారణ జరపాలన్న వేముల
- అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తించిన వారిపై చైర్మన్ కు ఫిర్యాదు చేశామని వెల్లడి
- కౌశిక్ రెడ్డికి వివరణ ఇచ్చుకునే అవకాశం ఇవ్వాలని విన్నపం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వాడుతున్న పదజాలం, అనుచిత వ్యాఖ్యలపై ఎథిక్స్ కమిటీలో విచారణ జరపాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎథిక్స్ కమిటీ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరఫున తమ వాదనను ఎంతో బలంగా వినిపించామని వెల్లడించారు.



22ఏ భూముల సమస్యలపై పోరుబాట...

- బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో రాంచందర్ రావు కీలక భేటీ
- మరో రెండు పోరాటాలకు రెడీ అవుతున్న తెలంగాణ బీజేపీ
- సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 22ఏ భూముల వ్యవహారంపై దీక్ష
- ఆదిలాబాద్నుంచి అసెంబ్లీ వరకు రైతు యాత్ర



తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లిం పును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధా నాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరా టాలకు సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. మరోవైపు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ లోని అసెంబ్లీ వరకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ 'రైతు యాత్ర' చేపడుతున్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది.

వేములవాడను దర్శించున్న మంత్రి పొన్నం

స్వామికి ప్రత్యే పూజలు , అభిషేకాల నిర్వహణ

వేములవాడ,ఆగస్ట్29నీలగిరి వార్త.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీ భీమేశ్వర స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఉదయం మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు, అధికారులు వారికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. దర్శనానంతరం వారికి పండితులు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్‌కుమార్ స్వామి వారి శేషవస్త్రంతోపాటు ప్రసాదాలను అందజేశారు. ...మిగతా 2 లో...



నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన...



వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారుర్తించి సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు.

న్యూఢిల్లీ,ఆగస్ట్29నీలగిరి వార్త.



జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యతను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశంసించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారులను సన్మానించిన గోపాలరావుపేట లయన్స్ క్లబ్:

నీలగిరి వార్త.


రామడుగు మండలం గోపాల్ రావు పేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున గోపాల్ రావుపేట ప్రభుత్వ పాఠశాల లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా కారులు రేణికుంట అభిషేక్ వాలీబాల్ పల్లపు దివ్య శ్రీ వాలీబాల్ పీడీ దొడ్డ వీరపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు ఉపాధ్యాయులు గుత్తం జలపతి రెడ్డి కుర్ర రవిని సన్మానించారు. లయన్స్ క్లబ్ మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి కర్ర శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైక్యత భావ సమైక్యత పెంపొందుతాయాని శరీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపందుతుందని వారు సూచించారు.ఎన్ని భాషలు వచ్చిన మాతృభాషను మరువద్దన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పీడీ వీపాల్ రెడ్డి తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గొడుగు అంజి యాదవ్ పాకాల మోహన్ కోశాధికారి మూల అనంత రెడ్డి మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి కర్ర శ్యాం సుందర్ రెడ్డి డైరెక్టర్స్ ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి ఎడవెల్లి రాజిరెడ్డి పబ్బతి మల్లారెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ్ దంపతుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

నీలగిరి వార్త.

ఉత్తమ్ దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చేసిన అభివృద్ధిపై చర్చకి రావాలని వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కోదాడ మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.శనివారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 5 ఏళ్ల ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి ఇప్పుడు జరిగిన అభివృద్ధిపై చర్చకు దమ్ము, ధైర్యం ఉంటే సమయము, ప్లేసు చెబితే అక్కడికి వస్తామని కానీ పుణ్య దంపతులపై వ్యక్తిగత విమర్శలు చేస్తే మా తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. కౌన్సిలర్ గా ఓడిపోయిన ఉపేందర్ అనే వ్యక్తి డబ్బా కొట్టు పెట్టుకొని బ్రతుకుతున్నాడు అన్న పదానికి అర్థం లేదని ఉత్తమ్ దంపతులు క్షుద్ర పూజలు చేస్తున్నారు అనటం సిగ్గుమాలిన చర్య అని దీని వెనక బొల్లం మల్లయ్య యాదవ్ హస్తం ఉందికి తీసుకోవటం దానిని కూడా రాజకీయం చేయటం సబబు కాదని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ యువకులను రెచ్చగొట్టి ఈ విధంగా అనిపించటం వారి భవిష్యత్తుని నాశనం చేయడం ఘోరమైన చర్యఅని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవాకులు చవాకులు పేలితే కాంగ్రెస్ సైన్యం పొరపాటున కూడా ఊరుకోదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శరభయ్య,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కొత్తా గురువయ్య, కాంగ్రెస్ నాయకులు భాష బోయిన భాస్కరరావు, సీతారాంరెడ్డి, నంబూరి సూర్యం,నలజాల



విలేకరిపై దాడి చేసిన సీఐని సస్పెండ్ చేయాలి

టియుడబ్ల్యూజె-143 జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య-

నీలగిరి వార్త.



కోదాడ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్ట్ సురేష్‌పై దాడికి పాల్పడిన కోదాడ పట్టణ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని టీయుడబ్ల్యుజె-143 జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్యయాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. వృత్తిపరంగా ప్రతి సంఘటనను చిత్రీకరించడం విలేకరి బాధ్యతలో భాగమని, తన వృత్తి ధర్మంలో భాగంగా వీడియో తీస్తున్న సురేష్‌పై సీఐ దాడి చేయడం దారుణమన్నారు.సీఐ కోదాడలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విలేకరుల పట్ల ఆయన వ్యవహారశైలిపై పలు విమర్శలు వస్తున్నాయని వీరయ్యయాదవ్ పేర్కొన్నారు. విలేకరులను దూషించే వారిని దగ్గ రకు తీసుకుని, జర్నలిస్టుల పట్ల ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల దొంగతనం కేసుకు సంబంధించిన వ్యవహారంలో ఓ దళిత విలేకరి వార్త రాయడంతో అతడిని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు.విలేకరుల పట్ల సీఐ వ్యవహరిస్తున్న తీరుపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు వజ్జె వీరయ్యయాదవ్ తెలిపారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులను సహించేది లేదని, విలేకరుల హక్కుల పరిరక్షణకు యూనియన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

వెంకటయ్యపల్లిలోని దివ్యాంగురాలు రజితను పరామర్శించి అండగా ఉంటానని హామినిచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నీలగిరి వార్త.

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన ఇడగొట్టి వెంకటి హారిక దంపతులు గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరి మూడవ కుమార్తె ఇడగొట్టి రజిత పుట్టుకతోనే దివ్యాంగురాలు కావడంతో తల్లిదండ్రులు కష్టపడి చిన్నారిని పెంచుతున్నారు.దివ్యాంగురాలు రజిత పరిస్థితిని తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం వెంకటాయపల్లి గ్రామంలోని ఆమె ఇంటికి స్వయంగా వెళ్లి రజిత పరిస్థితిని గమనించి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. వెంటనే గంగాధర ఎంపీడీవో తో మాట్లాడి రజితకు వికలాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని ఆదేశించారు. పెన్షన్ మంజూరు కు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కు రజిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంకిడి సంధ్య రామచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ ఆసిఫ్,మోహన్ రెడ్డి,గుర్రం నర్సాగౌడ్, సురేష్, జయంత్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



మూడు దశాబ్దాల సేవకు గౌరవ డాక్టరేట్

పుదుచ్చేరి వేదికపై కేశెట్టి సంతోష్ కుమార్‌కు అరుదైన గౌరవం

నీలగిరి వార్త.

మూడు దశాబ్దాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాండూరు మండలానికి చెందిన అభినవ కల్చరల్ సోషల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషనల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ ఆర్గనైజో గౌరవం లభించింది. శనివారం పుదుచ్చేరిలోని కంబన్ కలైయరంగం ఆడిటోరియంలో జరిగిన సామాజిక నాయకులు--దార్శనికుల సమ్మేళనం--2026లో సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారుం, వైద్య శిబిరాలు, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 98 సార్లు రక్తదానం చేసి ఉత్తమ రక్తదాతగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కేశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన ఒక్కరి విజయం కాదని, తన సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న సంస్థ సభ్యులు, దాతలు, అధికారులు, మీడియా మిత్రులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సహకారమేనని తెలిపారు. గౌరవం పెరిగిన కొద్దీ బాధ్యత కూడా పెరుగుతుందని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని చెప్పారు.



అమర్‌గొండ గ్రామంలో రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

నీలగిరి వార్త.

దహెగాం మండలంలోని అమర్‌గొండ గ్రామంలో శరవేగంగా జరుగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో నేరుగా సందర్శించి, పరిశీలించారు.? కలెక్టర్ గ్రామంలోని వ్యవసాయ భూముల అనుభవం గ్రౌండ్ ట్రూతింగ్ పనులు, గ్రామ పొలిమేర సరిహద్దులు, ఆవాస ప్రాంతాల సరిహద్దులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన భూములను స్వయంగా తనిఖీ చేసి, సర్వే పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఆధునిక సాంకేతికత పరిశీలన:సర్వేలో ఉపయోగిస్తున్న +చీమా రోవర్ పరికరాల పనితీరును, కంట్రోల్ పాయింట్లను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ కే హరిత క్షేత్రస్థాయిలో సాంకేతిక పరికరాల వినియోగం మరియు ఖచ్చితత్వంపై సర్వే సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.గ్రామస్థులతో ముఖాముఖి:గ్రామ మొత్తం విస్తీర్ణం, ప్రభుత్వ భూముల పరిమాణం, సంబంధిత సర్వే నంబర్లు మరియు రీ-సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక రైతులతో, గ్రామస్థులతో నేరుగా మాట్లాడి, రీ-సర్వేపై వారి అభిప్రాయాలు, వినతులు మరియు అభ్యంతరాలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ హరిత మాట్లాడుతూ.. రీ-సర్వే ప్రక్రియలో భూ సరిహద్దుల ఖచ్చితమైన నిర్ధారణ, రికార్డుల సమగ్ర పరిశీలన మరియు రైతుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. పనులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారం నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు వినయ్ కుమార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రామేశ్వర్, మండల సర్వేయర్ ధన్‌రాజ్, సంబంధిత రెవెన్యూ మరియు సర్వే శాఖల సిబ్బంది పాల్గొన్నారు..



నిరుద్యోగ యువత, మహిళలకు ఉచిత వృత్తి శిక్షణ

సింగరేణి సేవా సమితి,

రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో స్వయం ఉపాధికి ప్రోత్సాహం

నీలగిరి వార్త.:

సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత స్వయం ఉపాధి కలపనలో భాగంగా సింగరేణి సేవా సమితి, రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు వివిధ వృత్తి శిక్షణా కోర్సులను ఉచితంగా నిర్వహించబడును. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలు మరియు వారి కుటుంబ సభ్యులు, అలాగే సింగరేణి ప్రభావిత ప్రాంతాలు, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు శిక్షణ పొంది ప్రయోజనం పొందవచ్చును. ఈ శిక్షణను పూర్తి చేసిన తదుపరి ధృవీకరణ సర్టిఫికెట్లు కుడా అందజేయబడును.వృత్తి శిక్షణా కోర్సులు వివరములు :1)టైలరింగ్ 2)బ్యూటీషియన్ 3)ఫ్యాషన్ డిజైనింగ్ 4) మగ్గం వర్క్ 5)స్పోకెన్ ఇంగ్లీష్ 6)జూట్ & బంజారా బ్యాగ్స్ తయారీ 7)ఫోటోషాప్ 8)కంప్యూటర్ డి.టి.పి. ఈ కోర్సుల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు తమ నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి పొందడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మహిళలు ఇంటి వద్ద నుంచే కొన్ని వృత్తులను చేపట్టి ఆదాయం పొందేందుకు ఈ శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు 2 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, స్టడి సర్టిఫికెట్ జిరాక్స్ లతో ఆర్.జి.-1 ఏరియా జీఎం కార్యాలయం, పర్సనల్ విభాగం, సింగరేణి సేవా సమితి కార్యాలయం నందు స్వయంగా సంప్రదించగలరు.ఫ్యాకల్టీలకు దరఖాస్తులకు ఆహ్వానంపై వృత్తి శిక్షణా కోర్సులలో శిక్షణ అందించేందుకు తగిన ప్రతిభ, అనుభవం కలిగి, గుర్తింపు పొందిన సంస్థల నుండి అర్హత కలిగిన ఆసక్తి గల ఫ్యాకల్టీలు తమ విద్యార్హతలు, అనుభవం ఏరియా జీఎం కార్యాలయం, పర్సనల్ విభాగం, సింగరేణి సేవా సమితి కార్యాలయం నందు స్వయంగా సంప్రదించగలరు.

యూనివర్సిటీ పి.జి కళాశాల లోని MBA, MCA కోర్సులలో స్పాట్ అడ్మిషన్!

నీలగిరి వార్త.:

గోదావరిఖని లోని యూనివర్సిటీ పి జి కళాశాల లో 2026-27 విద్యాసంవత్సరానికి గాను ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు ఈనెల 31నుండి సెప్టెంబర్ 3 వరకు వరకు నిర్వహించబడతాయని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా. యాట ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు కళాశాల కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఐసెట్- 26 ప్రవేశ పరీక్ష లో అర్హత సాధించిన విద్యార్థులు అర్హత సాధించని విద్యార్థులు మరియ ఐసెట్ 26 ప్రవేశ పరీక్ష హాజరుకాని అభ్యర్థులు కూడా ఈ స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనవచ్చునని తెలిపారు స్పాట్ అడ్మిషన్ కి హాజరయ్యే విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ మరియు జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849300661,9618180415,7097096996 సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు.

కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.

నీలగిరి వార్త.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్ నందు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శనివారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ మరియు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ నవీన్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ క్రీడారంగానికి ధ్యాన్ చంద్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, స్థానిక క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఘనంగా కింగ్ అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు...

నీలగిరి వార్త..

ప్రముఖ టాలీవుడ్ నటుడు కింగ్ అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ టాకీస్ లో డాన్ రమేష్, ఆధ్వర్యంలో నాగార్జున జన్మదిన వేడుకలను అభిమానుల సమక్షంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కొలుగూరి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు, కుమారుడు కింగ్ నాగార్జున విక్రమ్ సినిమాతో పరిచయమై శివా, గీతాంజలి, నిన్నే పెళ్లాడుతా ,అన్నమయ్య, మన్మధుడు, మనం, సోగ్గాడే చిన్నినాయన, వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో ప్రేక్షకుల మెప్పు పొందిన వ్యక్తిగా ఇండస్ట్రీలో స్థిర స్థాయిగా నిలిచిపోయారు, ప్రేక్షకులకు అభిమానులకు మంచి మంచి చిత్రాలు అందించి ప్రేక్షకులను అలరించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు డాన్ రమేష్,మండల అధ్యక్షుడు రాజేష్, చందు, శ్రీనివాస్, శ్రీకాంత్, వడ్లూరు సంపత్, వడ్లూరి శశి కుమార్, గుల్లి కుమార్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు..



కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కి రాఖీ కట్టిన మహిళలు..

కూకట్ పల్లి నీలగిరి వార్త..

శుక్రవారం రోజు సోదర సోదరీమణులు ఆనందంగా జరుపుకునే రక్షాబంధన్ సందర్భంగా బాలానగర్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కార్యాలయములో మహిళలు పెద్ద సంఖ్యలో బండి రమేష్ కి రాఖీకట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కామినేని శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.





నూతన డివిజన్ అధ్యక్షుడు జాజిరావు శ్రీనివాస్ కి ఘన సన్మానం.

మియాపూర్ నీలగిరి వార్త ..


మక్త మహబూబ్‌పేట్ 241వ డివిజన్‌కు నూతన అధ్యక్షుడిగా జాజిరావు శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ నూతన డివిజన్ అధ్యక్షుడు జాజి రావు శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ 241వ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతన అధ్యక్షుడిని కోరారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్ , శివారెడ్డి , కుమారస్వామి , కొంచె బాబు , రామకృష్ణ , రాము, నవీన్ , శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.



మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యకు మరో అడుగు.. అట్టేపల్లి రామప్రభు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

శనివారం రోజు శేరిలింగంపల్లినియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని పెబ్బల్స్ బే అపార్ట్మెంట్ ను సందర్శించిన అట్టేపల్లి రామప్రభు పెబ్బల్స్ బే అపార్ట్‌మెంట్ వాసులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, మురుగు నీటి కాలుష్యం తో చెరువు కలుషితం అయిపోయి విపరీతంగా దోమల బెడద లాంటి సమస్యల పరిష్కారం, చెరువు సుందరీకరణ,అభివృద్ధి అంశాలపై అపార్ట్‌మెంట్ వాసులతో నేరుగా చర్చించి, వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజల సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుని, పరిష్కారం కోసం బాధ్యతగా ముందుకు సాగడమే మా విధానం అని రామప్రభు తెలియజేశారు. ప్రజల గొంతుక గా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మియాపూర్ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తామని తట్టలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు మందేపూడి వెంకటేశ్వర్లు, మొవ్వ కృష్ణ ప్రసాద్, కాకర్ల మధు, చావ రాధాకృష్ణ, చందన నరేంద్ర, సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అడప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, కడారి రాజు, ఎం. సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్ ముదిరాజ్, పి. వెంకటస్వామి, సత్యం, పవన్ చక్రవర్తి, ఎన్. చంద్రశేఖర్, పింటు కుమార్, నాని, శివ తదితరులు పాల్గొన్నారు.






కాంగ్రెస్ వైఫల్యాలపై ఎండగడుతూ బీజేపీ పార్టీ బలోపేతమే లక్ష్యం

నేడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

బీజేపీ జిల్లా అధ్యక్షులు యు. రమేశ్ కుమార్

తాండూరు, ఆగస్టు 29 :

కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ బలోపేతమే తమ లక్ష్యం అని జిల్లా బిజెపి అధ్యక్షుడు యు రమేష్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన యు. రమేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాండూరులోని వీరశైవ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బాధ్యతా స్వీకార మహోత్సవానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్ రావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధమని జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలపై కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. జిల్లాలో రాజకీయ సమీకరణాలను మార్చే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని ప్రజా సమస్యలను ఆయుధంగా చేసుకుని క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు . ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం



చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడం ద్వారా జిల్లాలో బీజేపీ శక్తిని చాటాలని జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బాలేశ్వర్ గుప్తా, విజయ్ కుమార్, కృష్ణ, బంటారం భద్రేశ్వర్, రజినీకాంత్, ఇందూర్ రాములు, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, దోమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కష్ట కాలంలో 10 సంవత్సరాలుగా పార్టీ జెండా మోసింది మేము

అందుకే అధ్యక్ష పదవికి నన్ను ఎంపిక చేశారు

పూటకో పార్టీ మారే వాళ్ళ మాటలు కార్యకర్తలు నమ్మవద్దు:- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

గత పది సంవత్సరములు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు నవాబ్ పేట్ మండల కేంద్రంలో పార్టీని ముందుండి నడిపించాం. సర్పంచ్ గా ఉండి కూడా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని నవాబు పేట్ మండలంలో బలోపేతం చేశాం. కార్యకర్తలకు అండదండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నాం. అప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో అధికారం చలయించిన కొంతమంది ఆయారం గయారాం లీడర్లు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ కండువా మార్చి ఏదో చేయాలని చూస్తున్నారు ప్రజలు మిమ్మల్ని చూసి చీదరించుకుంటున్నారు. కనీసం మానవతా విలువలు లేకుండా పూటకో పార్టీ మారడం సిగ్గుచేటు. దయచేసి నవాబ్ పేట్ మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎవరు కూడా ఇలాంటి వాళ్ళ మాటలు నమ్మకండి అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకటరెడ్డి. కార్యకర్తలకు సూచించారు.

రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారుల ఆదేశించిన

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



శనివారం కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో ఈఆర్ఓ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, ఎఈఆర్ఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ఓటర్లకు నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలనను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా జారీ చేసి నిబంధనల మేరకు విచారణ చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా సీనియర్ సిటిజెన్లు ఉన్నట్లయితే, వారి తరపున కుటుంబ సభ్యులు ఎవరైనా నోటీసులు స్వీకరించి, దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అధికారులకు సమర్పించవచ్చు అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. విచారణ నిర్వహించే ప్రదేశాలలో తగిన ఏర్పాట్లయిన షెడ్లు, త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సంబంధించిన ఎస్ఐఆర్ పూర్తి నివేదికను మండలాల వారీగా ఏఈఆర్ఓ లతో కలిసి ఆయన సమగ్రంగా సమీక్షించారు. కొడంగల్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్లను అదనపు ఎన్నికల అధికారి స్వయంగా సందర్శించి నోటీసులు జారీ చేసే విధానం, ఓటర్ల ఆధారాలను బిఎల్ఓ లు యాప్ లో అప్లోడ్ చేసే విధానంతో పాటు ఓటర్లతో ముచ్చటిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి అధికారులు ప్రత్యేక సమావేశ నిర్వహించి ప్రక్రియపై చర్చించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారుల ఆదేశించిన

రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారం కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో ఈఆర్ఓ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, ఎఈఆర్ఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ఓటర్లకు నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలనను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా జారీ చేసి నిబంధనల మేరకు విచారణ చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా సీనియర్ సిటిజెన్లు ఉన్నట్లయితే, వారి తరపున కుటుంబ సభ్యులు ఎవరైనా నోటీసులు స్వీకరించి, దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అధికారులకు సమర్పించవచ్చు అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. విచారణ నిర్వహించే ప్రదేశాలలో తగిన ఏర్పాట్లయిన షెడ్లు, త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సంబంధించిన ఎస్ఐఆర్ పూర్తి నివేదికను మండలాల వారీగా ఏఈఆర్ఓ లతో కలిసి ఆయన సమగ్రంగా సమీక్షించారు. కొడంగల్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్లను అదనపు ఎన్నికల అధికారి స్వయంగా సందర్శించి నోటీసులు జారీ చేసే విధానం, ఓటర్ల ఆధారాలను బిఎల్ఓ లు యాప్ లో అప్లోడ్ చేసే విధానంతో పాటు ఓటర్లతో ముచ్చటిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి అధికారులు ప్రత్యేక సమావేశ నిర్వహించి ప్రక్రియపై చర్చించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జనసేన, గ్రామస్తుల ఆందోళన

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో కొవ్వూరు మున్సిపాలిటీకి సంబంధించి చేపడుతున్న డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను శనివారం జనసేన నాయకులు చౌటుపల్లి శివ ఆధ్వర్యంలో గ్రామస్తులు, వ్యతిరేకిస్తూ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు చౌటుపల్లి శివ మాట్లాడుతూ , గత వైసిపి ప్రభుత్వం లో ఈ భూమిలో డంపింగ్ యార్డ్ పనులు చేస్తుండగా అడ్డుకున్నామని ఉద్యమం చేశామని అనంతరం పనులను ఆపారని ఇప్పటికే ఐ.పంగిడి గ్రామం చుట్టూ అనేక క్రషర్లు వెలయడం వల్ల తీవ్రమైన వాతావరణ కాలుష్యం శబ్దల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి సమీపంలోనే నిర్మించిన బయో గ్యాస్ కంపెనీ కారణంగా ఇప్పటికే నిత్యం తీవ్రమైన దుర్వాసన, ఇతర అనారోగ్య సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఊరికి సమీపంలోనే మున్సిపల్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల పరిస్థితి మరింత దిగజారి, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని . కాలుష్య కారక ప్రాజెక్ట్ లతో ఇప్పటికే సతమతమవుతున్న తమ గ్రామంపై మరో భారాన్ని మోపాలని చూస్తే సహించేది లేదని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని అధికారులు వెంటనే పూర్తిగా విరమించుకోవాలని నాయకులు గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎన్ఎల్ ప్రసాద్, మడిచర్ల వీర భద్రం, భీమడోలు శ్రీకాంత్, వేమన రామకృష్ణ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.





రాగోలపల్లిలో 1200 లీటర్ల సారా ఊట ధ్వంసం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాళ్లపూడి మండలం రాగోలపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా సారా తయారీ కేంద్రాలు నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో శనివారం ఎస్సై టి. రామకృష్ణ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సారా తయారీకి సిద్ధం చేసిన ఆరు డ్రమ్ముల బెల్లపు ఊటను గుర్తించి, సుమారు 1200 లీటర్ల ఊటను ధ్వంసం చేయడంతో పాటు 25 కేజీల అమ్మోనియాను ధ్వంసం చేశారు ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సారా మరియు ఇతర మత్తు పదార్థాలు తయారు చేసినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మద్యంతో అమాయక కుటుంబాలు ఆర్థికంగా, అనారోగ్యపరంగా చితికిపోతున్నాయని ఎవరైనా సారా తయారీకి పాల్పడితే సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇస్తే సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై స్పష్టం చేశారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





కొండగట్టు అంజనేయ స్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

నీలగిరి వార్త ప్రతినిధి

ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దేవాదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ హన్మంత రావు శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భం గా కమిషనర్‌కు ఆలయ అధికారులు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికా రు.అనంతరం కమిషనర్ స్వామివారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.దర్శనానంతరం వేద పండితులు కమిషనర్‌కు శేష వస్త్రంకప్పి ఘనంగా సత్కరించారు. వేదాశీర్వచనాల తర్వాత ఆల య అధికారులు కమీషనర్ కు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్ర మంలో దేవస్థాన అధికారులు, ప్రధాన అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణ ఇ-టెక్నో స్కూల్‌లో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మూడు డాబాల వీధిలోని నారాయణ ఇ-టెక్నో స్కూల్‌లో శనివారం నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ రాంబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, చదువులతో పాటు ఆటపాటలు పిల్లలకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. కాబట్టి విద్యార్థులు ప్రతిరోజూ చదువులతో పాటు ఆటపాటల్లోనూ ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన క్రీడా రంగానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. దేశానికి మూడుసార్లు ఒలింపిక్ బంగారు పతకాలు సాధించిపెట్టిన ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయుడు సాకా శ్రీను విద్యార్థులకు వివిధ రకాల ఆసక్తికరమైన ఆటలను నిర్వహించి అందరినీ అలరించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు



అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.జి.ఎం రామిరెడ్డి, ఆర్.ఐ సురేష్, హైస్కూల్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, ప్రైమరీ కోఆర్డినేటర్ సాహిత్య, అకాడమిక్ డీన్ కనకదుర్గ, వైస్ ప్రిన్సిపల్స్ జి. రోజ, ఎం. శివ కుమారి, ప్రైమరీ వైస్ ప్రిన్సిపల్ వేణు, ప్రీ-ప్రైమరీ వైస్ ప్రిన్సిపల్ సుధా, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నితిన్, ఎ.ఓ రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు సాకా శ్రీను ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకొండ ఎం కె ఆర్ డిగ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

తెలుగు భాష పరిరక్షణ కోసం ఎంతోమంది కవులు ఊపిరి ఉన్నంతవరకు పాటుపడి తెలుగు ఖ్యాతిని ఔన్నత్యాన్ని భాషా సంస్కృతిని ప్రతిబింబించారని దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామవత్ రవి అన్నారు.దేవరకొండ మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), దేవరకొండలో తెలుగు విభాగం నుండి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా "తెలుగు భాషా దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ తెలుగు విభాగాధిపతి జి.కోటయ్య మాట్లాడుతూ తెలుగు భాష అనేది కేవలం భావాన్ని వ్యక్తపరిచేది మాత్రమే కాదని అది మన చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, మన తల్లిదండ్రుల జ్ఞాపకాలు, తెలుగు నేల మట్టి వాసన ఇలా అన్నింటితో పెనవేసుకొని ఉంటుందని కాబట్టి మన మూలాలను మర్చిపోకుండా మన భాషను మనం కాపాడుకుంటూ ఇతర భాషలలో జ్ఞానాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి. లింగారెడ్డి, నాగేందర్, ఎ.శ్రీను, శివకృష్ణ, సిహెచ్.శ్రీనివాస్, నర్మదా దేవి తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధం

---వారం రోజుల నిరసన కార్యక్రమాలకు ముఖ్య కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే కార్యాచరణ సమావేశం

నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన వారం రోజుల నిరసన కార్యక్రమాలకు సంబంధించి చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో వరుసగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు శనివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న మల్యాల మండలంలో ప్రెస్‌మీట్ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన, ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు తీరుపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతారని అన్నారు. అలాగే వారం రోజుల పాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల కార్యాచరణను వెల్లడించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 2న గంగాధరలో నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ క్యాలెండర్ తదితర అంశాలపై నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలి భూసమస్యలపై నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 4న బోయినపల్లిలో మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలు, గ్యాస్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర అంశాలపై నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 5న గంగాధరలో విద్యార్థులు, యువత సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ తదితర అంశాలపై కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 6న రామడుగులో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలపై నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 7న చొప్పదండి, మల్యాలలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను గుర్తించి నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.



నాగర్ కర్నూల్ జిల్లారైతుల ఆదాయం పెంచేలా ఆధునిక సాంకేతికతను విస్తృతం చేయాలి కలెక్టర్

నీలగిరి వార్త ప్రతినిధి

కేవీకే పరిశోధనా కేంద్రం రైతులకు సాంకేతిక వారధిగా నిలవాలి డ్రోన్ టెక్నాలజీపై రైతులకు విస్తృత శిక్షణ ఇవ్వాలి కలెక్టర్ నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)ను సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కేవీకేలో రైతులకు అందిస్తున్న సేవలు, శిక్షణ కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్ ఇన్‌స్ట్రక్షనల్ ఫారంలోని వివిధ వ్యవసాయ ప్రదర్శనా యూనిట్లను పరిశీలించిన కలెక్టర్ విత్తన శుద్ధి, షేడ్‌నెట్ నర్సరీ, వర్మీకంపోస్ట్, పందిరి కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ యూనిట్ల పరిశీలన మార్కెట్ డిమాండ్, నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి, అదనపు ఆదాయం పొందే మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచన నాణ్యమైన విత్తనోత్పత్తి, విత్తన శుద్ధి, నిల్వపై రైతులకు విస్తృత శిక్షణ ఇవ్వాలని ఆదేశం విత్తనోత్పత్తిని రైతులకు అదనపు ఆదాయ మార్గంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచన వ్యవసాయంలో డ్రోన్ వినియోగాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రోత్సహించాలి పురుగుమందులు, పంట ద్రావణాల పిచికారీలో డ్రోన్ల వినియోగంపై రైతులకు ప్రత్యక్ష శిక్షణ ఇవ్వాలని ఆదేశం డ్రోన్ వినియోగంతో సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపిన కలెక్టర్ రైతుల సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపి ఫలితాలను క్షేత్రస్థాయిలో నిరూపించాలని సూచన రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా కేవీకే మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశం కేవీకే ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంపై జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ



పదవ తరగతి టాపర్స్ కు పూర్వ విద్యార్థుల ప్రతిభా, నగదు పురస్కారాలు..

నీలగిరి వార్త ప్రతినిధి

జమ్మికుంట మండలం ఆబాది జమ్మికుంట, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యాభ్యాసం చేసినటువంటి పూర్వ విద్యార్థులు పింగళి వెంకటరెడ్డి, మార్క విజయ్, ప్రకాష్,డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, అయిత శ్రీనివాస్, అమృత, సురేష్, అనే ఐదుగురు పూర్వ విద్యార్థులు 2015 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పురస్కారం మరియు సర్టిఫికెట్ ప్రధానం చేస్తూన్నారు. అందులో భాగంగా శనివారం, పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో,10వ తరగతి పబ్లిక్ పరీక్ష 2026 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు సర్టిఫికెట్ ప్రధానం చేశారు.
పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులు డొంకటి సాక్షిత, దొడ్డే రణవర్ధన్, మైస అక్షిత్, లకు 5000, 3000 ,2000 రూపాయల చొప్పున నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు .ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి అయిత శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణత్మక సందేశాన్ని అందించారు ... విద్యార్థులకు భవిష్యత్తు విద్యావసరాలు తీర్చడానికి తమ సహకారం అందిస్తామని మరొక పూర్వ విద్యార్థి డాక్టర్ లింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రాజేంద్ర కుమార్ ,కృష్ణమూర్తి,సృజన ,రాజశ్రీ, దుర్గాప్రసాద్, స్థానిక కౌన్సిలర్ సుజాత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ట్స్ కళాశాల లో ఎంబీఏ, ఎంసీఏ ప్రత్యేక ప్రవేశాలు.

మహిళా పీజీ కళాశాలలోనూ ఖాళీ సీట్ల భర్తీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ప్రత్యేక ప్రవేశాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఎంసీఏలో 12, ఎంబీఏలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 3 వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు తమ అసలు విద్యార్హత ధ్రువపత్రాలతో కళాశాలకు హాజరై ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయం మహిళా పీజీ కళాశాలలో ఎంబీఏలో 40 సీట్లు, ఎంసీఏలో 53 సీట్లు ఖాళీగా ఉన్నాయని మహిళా పీజీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థినులు అసలు ధ్రువపత్రాలతో హాజరై ప్రవేశం పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్.

పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐ.పి. ఎస్ .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆగస్టు 30 వ తేదిన వరంగల్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించే టీజుజు -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 దీమీూ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్



పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని దంపతులకు.

నూతన వస్త్రాలను బహూకరించిన నాయకులు తొర్రి లక్ష్మణ్ యాదవ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం ఏనుగల్లు గ్రామంలో నూతన గృహప్రవేశ మహోత్సవానికి నిర్వహించిన యాసాల సుధాకర్--సంధ్యారాణి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్ యాదవ్ , కాంటెస్ట్ సర్పంచ్ శీలం నాగరాజు నాగరాజు , వక్కల రాజు యాదవ్ , మాజీ ఉపసర్పంచ్ పెండ్లి రమేష్ యాదవ్ , సుంచు ప్రశాంత్ పాల్గొని నూతన గృహప్రవేశ దంపతులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమానికి పలువురు గ్రామ పెద్దలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



పన్ను వసూళ్లలో వేగం పెంచండి .

బల్దియా కమిషనర్ వెంకన్న.

టాప్ డిఫాల్టర్ల పై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేపట్టాలి.

పన్ను బకాయిల వసూళ్లకు కఠిన చర్యలు తీసుకోండి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల వసూళ్లకు నిర్దేశించిన లక్ష్యాల సాధనలో మరింత వేగం పెంచాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ట్యాక్సేషన్, రెవెన్యూ అధికారులతో ఆయన సర్కిల్‌ల వారీగా పన్నుల వసూళ్ల పురోగతిని సమీక్షించారు. ఆస్తి పన్నుల వసూళ్లు, కొత్త నిర్మాణాల గుర్తింపు, ప్రభుత్వ భవనాల రీ-అసెస్‌మెంట్, కమర్షియల్, నాన్ కమర్షియల్ భవనాల పన్నుల విధింపు, ఆన్ కలెక్టబుల్ డిమాండ్లు, డబుల్ అసెస్‌మెంట్లు, వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (ఖాళీ), ప్రాపర్టీ రివిజన్ తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.పన్నుల వసూళ్ల లక్ష్యాలను సర్కిల్, వార్డు స్థాయిలో విభజించి, రోజువారీ పురోగతిని తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచించారు. కొత్త అసెస్‌మెంట్లు, పెండింగ్ బకాయిలు, వీఎల్‌టీ, డబుల్ అసెస్‌మెంట్లు, కమర్షియల్ భవనాల గుర్తింపు తదితర అంశాలపై రెవెన్యూ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. పన్నుల అసెస్‌మెంట్, వసూళ్ల ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం డిస్మాంటిల్ చేసిన భవనాలకు సంబంధించిన పాత హౌస్ నంబర్లను గుర్తించి, పూర్తి వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ వివరాలను ఉప కమిషనర్లు మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, తుది నివేదికను సమర్పించాలని సూచించారు.పెద్ద మొత్తంలో పన్ను బకాయిలు ఉన్న డిఫాల్టర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిల వసూళ్లకు ఆర్ఆర్ చట్టం ప్రకారం చర్యలు చేపట్టేందుకు వివరాలను సమర్పించాలని తెలిపారు.నగర పరిధిలోని ప్రతి ప్లాట్‌ను



గుర్తించి నిబంధనల ప్రకారం వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (ఖాళీ) వసూలు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. పన్నుల వసూళ్లలో వెనుకబడిన సర్కిళ్లు, వార్డులను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పర్యటించి బకాయిలను సేకరించాలని సూచించారు.నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్య సాధన దిశగా సిబ్బందిని సమన్వయం చేయాలని ఆదేశించారు.

పన్ను వసూళ్ల లో వృద్ధిని పెంచడానికి త్వరలోనే వార్డు ఆఫీసర్ లు బిల్ కలెక్టర్ లు,రెవిన్యూ అధికారులతో సమన్వయం సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆస్తి పన్ను తో సమాంతరం గా నీటి పన్ను బకాయి లపై దృష్టి సారించాలని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు.సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు బిర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి, ట్యాక్సేషన్ అధికారి రామకృష్ణ, ఐటీ మేనేజర్ రమేష్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బాలసముద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. స్విమ్మింగ్ వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ తెలిపారు. ఈ స్విమ్మింగ్ పూల్‌ను క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.




సావనీర్ బుక్ లో రాష్ట్ర ఏర్పాటు అయిన వాటి నుంచి.

అభివృద్ధికి సహకరించిన నాయకుల పేర్లను సావనీర్ బుక్కులో పొందుపరచాలి .

40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధికి సంబంధించిన ఫోటోలు అప్పటి బి ఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధుల ఫోటోలు సావనీర్ బుక్ లో ప్రచురించినందున వెంటనే ప్రచురించిన సావనీరును తొలగించి నూతనంగా బుక్ ను ప్రింట్ చేయాలని 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి వరంగల్ మహా నగర పాలక సంస్థకమిషనర్ వెంకన్నకు వినతిపత్రం ఇచ్చి వివరించినారు వరంగల్ మహా నగర పాలక సంస్థ పాలకవర్గం ఎన్నికలు 2021 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినది 2026 సంవత్సరంలో మే 6 తారీఖున కార్పొరేటర్ల పదవీకాలం ముగిసినది సుస్థిరాభివృద్ధిబి సమగ్ర ప్రగతి వరంగల్ మహానగరం 2021బి 2026 మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఒక సావనీర్ ను ప్రింట్ చేసి జిడబ్ల్యుఎంసీ అధికారులు ఆగస్టు 24వ తారీఖున కార్పొరేటర్ లందరికీ పంపించినారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది డిసెంబర్ 2023 సంవత్సరం వరకు కొనసాగినది సావనీర్ ప్రింట్ లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ద్వారా అనేక కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టినారు సావనీర్ బుక్ లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అప్పటి శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్, చల్ల ధర్మారెడ్డి, ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బసవరాజ్ సారయ్యలు అభివృద్ధి కార్యక్రమములు ప్రారంభోత్సవంలో సమావేశంలో అనేకమార్లు పాల్గొన్న ఫోటోలు సావ నీర్ బుక్ లో ప్రచురించలేదు పక్షపాత వైఖరితో సావనీర్ బుక్ లో బి ఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల ఫోటోలు పెట్టకుండా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల ఫోటోలు పెట్టడం సరికాదని వెంటనే తమరు పంపించిన సావనీర్ బుక్ ను వాపస్ తీసుకొని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిన వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పదవి కాలం పూర్తి అయ్యేవరకు సంబంధించిన ప్రజా ప్రతినిధులపాల్గొన్న పోటోలను ముద్రించాలని కోరుతున్నాను.

నీట్ (పీజీ) పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నీలగిరి వార్త.

నీట్(పీ.జీ) పరీక్ష కేంద్రాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానుండగా, అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్. మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించి నిశిత పరిశీలన జరిపారు. పరీక్షా కేంద్రాల్లో సరిపడా కంప్యూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నీట్(పీ.జీ) పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, ఏ.సీ.పీ ప్రకాశ్, తహసిల్దార్లు వినయ్ కుమార్, హరికిషోర్,

కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు ఉన్నారు.నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

ఫీజుల బకాయి - బీజేపీ లడాయి.

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మండిపాటు.

-లక్షల మంది విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న ప్రభుత్వం.

-రూ. 15 వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

వరంగల్ చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు, శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా వరంగల్ చౌరస్తాలో బీజేవైఎం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 15 వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు.కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేని ఏకైక దుస్థితి ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఉందంటూ ఆయన దుయ్యబట్టారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోని పక్షంలో ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల, మరోవైపు ఆయుష్ వైద్య విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక వైఖరిని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పద జీవో 97 వల్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు, ఈసెట్ రాసే విద్యార్థుల భవిష్యత్తు తీవ్ర ఆందోళనలో పడిందని మండిపడ్డారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా విద్యా రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనపరుస్తోందని ధ్వజమెత్తారు.పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఆయుష్ విద్యార్థులకు అత్యంత తక్కువ స్టైపెండ్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని



ఎండగట్టారు.విద్యార్థుల న్యాయమైన సమస్యలపై పోరాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ని అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, నిరసనలను పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని దుయ్యబట్టారు.ప్రభుత్వాలు మారినా విద్యార్థుల తలరాతలు మారలేదని, విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. వెంటనే జీవో 97ను రద్దు చేయాలని, ఆయుష్ విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతామని గంట రవికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రవణ్, బీజేపీ నాయకులు ఆడేపు రవిరాము, రాళ్లబండి మున్నా, మహంత్, బాశెట్టి సాయి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, బైరి శ్యాంసుందర్, , రాయపురం కుమారస్వామి, పోనుగోటి వెంకట్ రావు,అంకాల జనార్ధన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు తెకుమట్ల రేణుక, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మదాసు రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దండు కిషన్, కర్నె రవీందర్, మెంతుల యాదగిరి, మార్తా ఉషారాణి, జీలకర్ర వీరస్వామి మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టు నేత అనిల్ రెడ్డిని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్

దివంగత సరళారెడ్డికి నివాళులు

ఖమ్మం(భద్రాచలం), నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 29:

భార్య మృతి పట్ల తీవ్ర విషాదంలో ఉన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం టీవీ9 రిపోర్టర్ కర్ర అనిల్ రెడ్డిని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు. భద్రాచలంలోని అనిల్ రెడ్డి నివాసానికి శనివారం వెళ్లిన నాయకులు ఆయనను ఓదార్చి, దివంగత సరళా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సరళా రెడ్డి మృతి పట్ల మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, ఎలుగోటి వెంకట్రావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షుడు కందబోయిన నాగకృష్ణ, జి. గోపాలకృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సుంక మహేష్, మణుగూరు నాయకులు పొదిల సుబ్బారావు, భద్రాచలం నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



సత్యానంద్ కు టిడబ్ల్యూజేఎఫ్ ఘన నివాళి

టిడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రలో కుటుంబ సభ్యులకు పరామర్శ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 29:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే అమర జర్నలిస్టు సత్యానంద్ సేవలు శ్లాఘనీయమని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ , రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యులు నాగేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సంతోష చక్రవర్తి లు అన్నారు. జర్నలిస్టుల ఇండ్ల సాధన కోసం టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర శనివారం మధిర నియోజకవర్గంలో ఎల్ గోవింథాపురంలో గల అమర జర్నలిస్టు మందా సత్యానంద్ నివాసానికి చేరుకుంది. ఫెడరేషన్ బృందం వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... యువ జర్నలిస్ట్ రోడ్డు ప్రాంతంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన లేని లోటు వారి కుటుంబానికి జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటు అని వారన్నారు. పసితనం వీడని చిన్నారుల చదువుల బాధ్యతను తమ యూనియన్ బుజస్కందాలపై వేసుకుందని భవిష్యత్తులో వివిధ సంఘాల సహకారంతో ఆ కుటుంబానికి చేయూతను అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రజా సంఘాల బాధ్యులు జర్నలిస్టు జిల్లా నగర ప్రెస్ క్లబ్ కమిటీల బాధ్యులు వీడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ రెవెన్యూ ఉద్యోగి పై అవినీతి ఆరోపణలు

ప్రమోషన్లు వచ్చినప్పటికీ బేఖాతర్

బంగారు బాతు గుడ్డయిన జూనియర్ అసిస్టెంట్ పోస్ట్

15 ఏళ్లుగా ఇష్టారాజ్యం

జూనియర్ అసిస్టెంట్ అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్

ఖమ్మం(తల్లాడ), నీలగిరి వార్త ఆగస్టు 29:

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఏ ఉద్యోగి అయినా ప్రమోషన్ వస్తే ఎగిరి గంతులేస్తారు. తన స్థాయి నుండి పై స్థాయికి ఎదగటానికి ఉవ్విళ్ళూరు తుంటారు. అయితే అందుకు భిన్నంగా తల్లాడ తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ వ్యవహరిస్తున్నారు. తనకు రెండు దఫాలుగా ప్రమోషన్ వచ్చినప్పటికీ ఆ ప్రమోషన్ ను కాలదన్ని తను కూర్చున్న జూనియర్ అసిస్టెంట్ సీటును వదలకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన ఇతను ఇదే కార్యాలయంలో వీఆర్ఏ గా తన ఉద్యోగ ప్రస్థానం మొదలుపెట్టి జూనియర్ అసిస్టెంట్ పదవి వచ్చిన తర్వాత గత దశాబ్ద కాలంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇతనికి రెండు దఫాలుగా ప్రమోషన్ లభించినప్పటికీ ఆ ప్రమోషన్ను వదులుకొని జూనియర్ అసిస్టెంట్ గానే కొనసాగుతున్నారు. ప్రమోషన్ తీసుకుంటే ఇక్కడ నుండి బదిలీపై మరొక మండలానికి వెళ్ళవలసి వస్తుందని భావించి తల్లాడ తాసిల్దార్ కార్యాలయంలోనే జూనియర్ అసిస్టెంట్ గా కొనసాగుతున్నాడని అతనికి ఈ పోస్టు బంగారు బాతు గుడ్డుగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి దండుకుంటున్నారని అందుకని ఇక్కడి నుండి అతనికి మరొక ప్రాంతం వెళ్లడానికి ఇష్టం లేక పోతుందని వారు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ జూనియర్ అసిస్టెంట్ కు ధరణి ఆపరేటర్ గా పెనుబల్లి మండలానికి బదిలీ అయినప్పటికీ, అతను తనకున్న పలుకుబడితో పెనుబల్లి కి వెళ్లకుండా తల్లాడ తాసిల్దార్ కార్యాలయంలోని తిష్ట వేశాడని ఆరోపణలు ఉన్నాయి. వైరా తాసిల్దార్ కార్యాలయం నుండి తల్లాడకు ధరణి ఆపరేటర్ గా బదిలీ అయిన ఉద్యోగి జాయిన్ అయినప్పటికీ ఇతను మాత్రం ధరణి ఆపరేటర్ గా పెనుబల్లి మండలానికి వెళ్లకుండా తల్లాడ తహసిల్దార్ కార్యాలయంలోనే కొనసాగుతున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ధరణి ఆపరేటర్లకు బదిలీ చేయగా ఆ నిబంధనలు ఏమాత్రం తనకు వర్తించమని బాహాటంగా ఇతను చెప్పుకుంటున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. భూభారతి రిజిస్ట్రేషన్ సైతం చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తల్లాడ మండలం తల్లాడ అన్నారుగూడెం బాలపేట మల్లారం పినపాక మెట్టపల్లి గ్రామాలకు చెందిన కొందరిని తమకు అక్రమంగా వసూలు చేసేందుకు కొంతమందిని బ్రోకర్లుగా ఏర్పాటు చేసుకొని తన అవినీతి తండాను కొనసాగిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ ఉద్యోగిపై దృష్టి సారించి అతనిపై చర్యలు తీసుకోవాలని వెంటనే అతనిని తల్లాడ తాసిల్దార్ కార్యాలయం నుండి బదిలీ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ కి ఎల్.ఓ.సీ ద్వారా.

ఉచిత వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్న డిసిసి అధ్యక్షుడు అయూబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ ఆరోగ్యం క్షీణించడంతో, ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వనం భాస్కర్ గారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ వెంటనే స్పందించి, ఆయనకు మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నేడు ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఉచితంగా వైద్యం అందే విధంగా అవసరమైన చర్యలు చేపట్టి, సంబంధిత అధికారులతో సమన్వయం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.వనం భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆయనకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మహమ్మద్ అయూబ్ గారు తెలిపారు.అలాగే వరంగల్ తూర్పు జర్నలిస్టు అంటే నాకు ఎంతో మమకారం ఎందుకు అంటే నా ఎదుగుదలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందుకు ఎప్పటి ఏ జర్నలిస్టు అయినా ఇదే రీతిలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు..

సెప్టెంబర్ 3న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ

డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

పూర్తి వివరాల కొరకు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు - 29:

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబీ & జీ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్-ఇన్- ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఖీ-2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్దేశిత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు ట్టజూం://ఎష్ట్రుఎఎఖ్ఎవ్.వశ్రీఖఅస్ట్రుఅఖ.స్ట్రశీ ఙ.అఅ ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.



ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్,



మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 84 వేల 742 నోటీసుల జనరేట్ చేయబడి 36 వేల 664 నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. 2102 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కామారెడ్డి తహసిల్దార్ హిమబిందు, సూపరిండెంట్ రాజేశ్వర్. ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుందరకాండ పారాయనము రెండూవరోజు.

త్రిజట స్వప్నముతో సీతమ్మ తల్లికి కొంత ఊరట.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్థానిక శ్రీ గోవింద రాజుల గుట్ట రెండవ రోజు సుందరకాండ పారాయణములో బాగంగా 12 అవృతాలు గట్టు. రంగాచార్య ప్రవచనములో శనివారం సీతా దేవి అశోక వనములో దుఖిస్తూ రాక్షస రాజు రవణాసురుడు వచ్చి మాటలతో బాధపెట్టి లొంగి పోవాలని, అపుడు సీతమ్మ నాకు శ్రీరామూడే నన్ను రక్షిస్తాడు అతడే నా సరస్వము అని చెప్పగా రక్షస స్త్రీలకి మనస్సు మాట మార్చుకోవాలని చెప్పి వెళ్ళిపోగా ఆ సందర్భలో త్రిజట అనే ఆడ రాక్షసి కి మంచి స్వప్నము వచ్చినది అని సీతాదేవికి ఇలా చెప్పెను తల్లి సీతా మాతా రాత్రి తెల్లవారు నాకు మంచి కలవచ్చింది అందులో శ్రీరామ లక్షణనులు పల్లకిలో వచ్చినట్టు వానర సైన్యముతో లంకకు వచ్చినారని, రావణుడి తో యుద్ధం చేసి ఓడించి నిను కొనిపోవుటకు వస్తున్నాడని విశ్వాసంతో చెప్పగ మంచి స్వప్నం వచ్చింది నీవు చింతించకు అని చెప్పడం వల్ల సీతాదేవికి కొంత ఊరట కలిగింది, బ్రహ్మి ముహూర్తంలో వచ్చిన కల నెరవేరుతుందని చెప్పగ సీతమ్మ తల్లి కొద్దీ గా శాంతపడింది, మానవుడి కెవరికైనను దుస్వప్నం వస్తే ముడు సార్లు త్రిజట త్రిజట త్రిజట అని అనుకోవాలని అని తన స్వప్న వృతాంతం మనస్సులో అనుకోని లేవాలని అపుడు కొంత మేలు కలుగుతుందని రెండవరోజు చాతుర్మాస్య వ్రతము లో భాగంగా పూర్తి ఐనదని చెప్పారు, ఇట్టి వేడుకలకు రాష్ట్ర సంప్రదాయ కార్యదర్శి చాత్తాద శ్రీవైష్ణవ సంగం, ఆధ్యాత్మిక సత్సంగ్ నిర్వాహకులు విశ్రాంత అధ్యాపకులు పుల్లఖండం ఉపేంద్ర స్వామి, జిల్లా అధ్యక్షులు తిరుణగరి చందర్, ప్రధాన కార్యదర్శి దాస్యం. రూపావతి రంగనాధ్, కోశాధికారి,దాస్యం. నారాయణస్వామి, సహాయ కార్యదర్శి రవి కుమార్, స్థాన చార్యులు వరయోగుల. వేణుమాధవ్, మహిళలు. సభ్యులు పాల్గొన్నారు, ఈ రోజు ఆంజనేయ స్వామికి 108 వడలు, తమలపాకులు దండ సమర్పణ కుర్మాచలం.కృష్ణ గోవిందు, అరున్ కుమారాచార్య, శ్రీకాంత్, గిరి ప్రదక్షిణ సేవాదల్ బాధ్యులు రంజిత్, వేణు తదితరులు, మహిళలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఆనంతరం తీర్ధ ఘోష్టి తో కార్యక్రమం సుసంపన్నం ఐనది.



తొర్రి లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎనుగల్లు గ్రామంలో.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన.

ఎనుగల్లు గ్రామ నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం ఏనుగల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకూబ్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎం.ఎస్. ఫంక్షన్ హాల్ నిర్వాహకులు శ్రీ రావుల అంజయ్య , శ్రీ యాదగిరి , 3వ వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్ యాదవ్ , 7వ వార్డు సభ్యులు నల్లపు రంజిత్ ,నల్లపు అజయ్ , గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని, దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



కామారెడ్డిలో అభివృద్ధిపై చర్చకు సిద్ధం



కాంగ్రెస్?కు బీఆర్ఎస్ సవాల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లాలో తమ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ మూడేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నాయకులు సవాల్ చేశారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో శనివారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఏడాదిగా వరద ప్రభావిత ప్రాంతానికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని వారికి పిండ ప్రదానం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఇలా అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందేమోనని అలా చేశామని, దానిపై కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని విమర్శించారు. పట్టణంలో డివైడర్లు శాస్త్రీయ పద్ధతిలో నిర్మించలేదని చెప్పడం సిగ్గుచేటని, జాతీయ రహదారిపై డివైడర్లు ఎలా ఉంటాయో అదే విధంగా నిర్మాణం జరిగిందని తెలిపారు. ఏడాది నుంచి డివైడర్ల మధ్య లైట్లు వెలగడం లేదని, ఆ దారి వెంట వెళ్తుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జీవధాన్ నుంచి చెరువు వద్దకు వెళ్లే రహదారి కేవలం 5 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే పూర్తవుతుందని, అది కూడా చేయలేదని, దీనికి కూడా శాస్త్రీయ పద్ధతి కావాలా అని ఎద్దేవా చేశారు.మూడేళ్లలో కోట్లాది రూపాయల పనులు చేశామని చెబుతున్నారని, రూ.5 కోట్ల పనులు కూడా చేయలేదని విమర్శించారు. నాటి సీఎం కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా ఆ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేసేవారని, ప్రస్తుత సీఎం కామారెడ్డికి వచ్చి రూపాయి ఇవ్వకుండా వెళ్లడం శోచనీయమన్నారు. కేసీఆర్ హయాంలో వచ్చిన రూ.23 కోట్ల టుఫిడ్కో ఫండ్స్ జీవో మార్చి పనులు చేస్తున్నారని, రూ.8 కోట్లతో స్టేడియం పనులకు కేటీఆర్ శిలాఫలకం వేస్తే దానినే కొత్త జీవో తెచ్చి ఇండోర్ స్టేడియం పనులు చేస్తున్నారని విమర్శించారు.గత ఐదేళ్ల తమ పాలనలో రూ.150 కోట్ల పనులు జరిగాయని, మూడేళ్లలో రూ.3 పనులు కూడా చేయలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.50 కోట్ల పనుల్లో రూ.16 కోట్ల పనులు తిరిగి వెళ్లిపోయాయని, దేవీవిహార్ నుంచి ఎస్పీఆర్ పాఠశాల వరకు రూ.3.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు పనులు చేస్తే మాజీ ఎమ్మెల్యేకు ఎక్కడ పేరు వస్తుందోనని క్యాన్సిల్ చేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు నిధులు తెచ్చి, పనులు చేసి తమ విషయంలో మాట్లాడితే బాగుంటుందన్నారు. వరద సమయంలో బాధిత ప్రజల ప్రతి ఇంటికి వెళ్లామని, ఆర్థిక సహాయం అందించామని, ప్రజలకు వెన్నుదన్నుగా ఉన్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఎక్కడా కనిపించడం లేదని, వరద సమయంలో బాధిత ప్రజల పట్ల అమానుషంగా మాట్లాడారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసర్ల స్వామి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కుంబాల రవియాదవ్, కౌన్సిలర్లు కౌన్సిలర్లు హఫీజ్, ప్రభాకర్ యాదవ్, లోలం శ్రీనివాస్, మామిండ్ల లక్ష్మణ్, మన్సూర్, భాను పాల్గొన్నారు.



బల్దియా సమావేశం రసాభాస



మూడు పార్టీల కౌన్సిలర్ల నిరసనలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి బల్దియా కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. మూడు పార్టీల కౌన్సిలర్లు సంయమనం కోల్పోయారు. ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ సమావేశాన్ని రణరంగంలా మార్చారు.కామారెడ్డి మున్సిపల్ సమావేశాన్ని ముఖ్యమైన 9 అంశాలతో శనివారం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాకముందే బీఆర్ఎస్ కౌన్సిలర్లు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ పోడియం వద్ద అధికారులతో వాగ్వాదానికి దిగారు. పట్టణంలోని పలు వార్డుల్లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కౌన్సిలర్ హఫీజ్ ప్రశ్నిస్తుండగా కాంగ్రెస్ కౌన్సిలర్ అంజాద్ కలుగజేసుకుని ప్రతిసారి బీఆర్ఎస్ కౌన్సిలర్లు తమ వార్డు కాకుండా అన్ని వార్డులపై మాట్లాడటం సరికాదన్నారు. ప్రతిసారి సమావేశం వాయిదా పడుతుందనడంతో బీజేపీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగగా కాంగ్రెస్ కౌన్సిలర్లు కుర్చీలు కింద పడేశారు. దాంతో సమావేశం గందరగోళంగా మారింది.కామారెడ్డి లో వరదలు వచ్చి ఏడాదైనా ఒక్కరూపాయి ఇవ్వని సీఎం డౌన్?డౌన్ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా బీజేపీ ఎమ్మెల్యే ఒక్క పనికి అయినా కొబ్బరికాయ కొట్టి పనులు చేపట్టారా అని కాంగ్రెస్? కౌన్సిలర్లు ప్రశ్నించారు. కమిషనర్ వచ్చి సముదాయించే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. మరోవైపు పట్టణంలో అక్రమ కట్టడాలపై బీఆర్ఎస్ నేతలు పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అక్రమ కట్టడాలకు నోటీసులిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎజెండాలో ఉన్న అంశాలపై చర్చ మొదలు కాకుండానే వాగ్వాదం, గొడవలు, తోపులాటలు, నిరసనలు కొనసాగడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. అడిషనల్ కలెక్టర్ ఎన్.వై.గిరి కౌన్సిల్ హాలుకు చేరుకుని సమావేశాన్ని కొనసాగించారు.



కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ సర్పంచులు..

నీలగిరి వార్త.

జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చిట్యాల మండలంలోని బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన రామచంద్రాపూర్ సర్పంచ్ గాజా హేమలత అశోక్, కైలాపూర్ గ్రామ సర్పంచ్ కోదారి ఓదెలు తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల ముఖ్య నాయకులు, సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి,రైతు సంక్షేమం, మహిళల సాధికారత, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు తమ గ్రామాల అభివృద్ధికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ తరపున స్వాగతం పలుకుతూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాల్వంచలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం

సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ గారి ఆధ్వర్యంలో మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్వంచ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు గ్రామ ప్రజలకు సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత--ట్రాఫిక్ నిబంధనలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల భద్రత, నేరాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే ఆ్రపాఖ ఫైళ్లు లేదా యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ లేదా ఇన్‌స్టాల్ చేయవద్దని తెలిపారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఆ్రపాలు, పాస్‌వర్డ్‌లు, ఆ్రOటీలు ఎవరికీ వెల్లడించవద్దని, బ్యాంకు అధికారులు లేదా పోలీసు అధికారులు ఆ్రపాలు అడగరని స్పష్టం చేశారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.“అప్రమత్తతే సైబర్ నేరాలకు తొలి రక్షణ.. బాధ్యతాయుతమైన ప్రయాణమే సురక్షిత సమాజానికి బాట.”ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, మాచారెడ్డి ఎస్ఐ విజయ్, సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, షీ టీమ్ ఇన్‌చార్జ్ సౌజన్య, పోలీస్ కళాబృందం సభ్యులు, మాచారెడ్డి



పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.పాల్వంచ గ్రామ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ సత్యం, ప్రజా ప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కామారెడ్డి బల్దియాలో ఉద్రిక్తత

రాజీనామా చేస్తామన్న బీఆర్?ఎస్? కౌన్సిలర్లు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వార్డులో సమస్యలపై పట్టు ఉన్న తమను వదిలి నేరుగా వార్డుల్లో అధికారులు తిరగడంపై బీఆర్?ఎస్? కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కామారెడ్డి కౌన్సిల్? సమావేశం నిర్వహించారు.సమావేశం ప్రారంభం కాగానే బీఆర్ఎస్ కౌన్సిలర్లు పోడియం ముందుకు వెళ్లి నిరసన తెలిపారు. తమ వార్డులో అధికారిక కార్యక్రమాలకు సంబంధించిన కనీస సమాచారం ఇవ్వడం లేదన్నారు. తన వార్డులో నెల క్రితమే జేసీబీతో పని చేయిస్తుంటే మధ్యలోనే తీసుకెళ్లారని, ప్రస్తుతం అదే పని తనకు చెప్పకుండా వచ్చి జేసీబీతో చేయించడం ఎంతవరకు సమంజసమని కౌన్సిలర్ అరికల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. ఏదైనా అడిగితే షబ్బీర్ అలీ చెప్పారు, నయీమ్ చెప్పారని పనులు చేస్తే తాము ఉండి ఎందుకుని ఆయన ప్రశ్నించారు. ఇక తాము వార్డులకు అవసరం లేదని.. రాజీనామా చేస్తామని, పనులు చేసుకోండని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును నిరసిస్తూ నల్ల కండువా కౌన్సిల్ టేబుల్?పై వేసి నిరసన తెలిపారు.




అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం రామేశ్వరం పల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్లో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాం. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు సులభంగా అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం కలుగుతుంది.అని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు .కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రోడ్లు, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.అని షబ్బీర్ అలీ తెలిపారు.ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోంది.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. అని అన్నారు.కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను సమన్వయంతో అమలు చేయడానికి కృషి చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది.అని ఎంపీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాణి రాజు, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ



చైర్మన్ రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, గ్రామ వీడీసీ అధ్యక్షులు సూర్యకాంత్, సొసైటీ చైర్మన్లు భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, సర్పంచులు రేఖ, కృష్ణ రావు, లింగ రెడ్డి, సంతోష్, సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, మహిపాల్, రాజబాబు, అంకం రాజు, యాదవ రెడ్డి, స్వామి, దయాకర్ రెడ్డి, పండ్ల రాజు, ఖాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, యువజన కాంగ్రెడ్ మండల అధ్యక్షులు వెంకటేష్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, శ్రీకాంత్, కోటను స్వామి, రాకేష్, సతీష్, ధర్మయ్య, కిరణ్, సురేష్ పాత్రికేయ మిత్రులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నూతన ఇన్‌స్టంట్ గురు బ్రాంచ్ ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో ఓల్డ్ బస్టాండ్ జనని హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన “ఇన్‌స్టంట్ గురు”డెలివరీ బ్రాంచ్‌ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన మరియు సురక్షితమైన డెలివరీ సేవలు అందించడం ఎంతో అవసరమని అన్నారు. “ఇన్‌స్టంట్ గురు” ద్వారా వినియోగదారులకు ఖీఘ్ర ణవశ్రీఅజవతీఎ, దీవర్ అస్త్రవ, అందిస్తూ, స్థానిక ప్రజలకు మెరుగైన డెలివరీ సేవలను అందించాలని ఆకాంక్షించారు.‘” అనే లక్ష్యంతో ఇన్‌స్టంట్ గురు ముందుకు సాగడం అభినందనీయమని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నూతనంగా ప్రారంభమైన ఈ బ్రాంచ్ విజయవంతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్, సునీల్ గౌడ్, పండు శ్రీకాంత్,సంస్థ నిర్వాహకులు, పుల్లూరి జ్యోతి,సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి పురపాలక సంఘ అత్యవసర సమావేశం



ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు

అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి సూచించారు.శనివారం కామారెడ్డి పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఆగస్టు నెలకు సంబంధించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 9 ఎజెండా అంశాలను కౌన్సిల్ సభ్యుల ముందుంచి చర్చించారు.ఈ



సందర్భంగా పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పురపాలక సంఘానికి సంబంధించిన వివిధ అంశాలపై సభ్యులు చర్చించారు. ఎజెండాలో ప్రతిపాదించిన 9 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.అత్యవసర సమావేశంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘంలోని ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించి, ఆయా వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనను ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వార్డుల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ



సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ కీర్తిని అంతర్జాతీయ వేదికపై చాటనున్న అక్షిత

జాతీయ స్థాయిలో స్వర్ణం. ఏషియన్ పోటీలకు భారత జట్టులో స్థానం

నీలగిరి వార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, చింతకుంట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆకుల అక్షిత భారతదేశం తరఫున ఏషియన్ త్రోబాల్ పోటీలకు ఎంపికై అరుదైన ఘనత సాధించింది.గత నెలలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో నిర్వహించిన జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున పాల్గొన్న ఆకుల అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టుకు బంగారు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. జాతీయ స్థాయిలో ఆమె చూపిన అత్యుత్తమ ప్రదర్శనను గుర్తించిన ఎంపిక కమిటీ అక్షితను భారత జట్టుకు ఎంపిక చేసింది.శ్రీలంకలోని నిగాంబో ఇండోర్ స్టేడియంలో నవంబర్ 19 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న ఏషియన్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆకుల అక్షిత భారతదేశం తరఫున పాల్గొననుంది. అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో చింతకుంట గురుకుల పాఠశాల, కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.ఆకుల అక్షిత సాధించిన ఈ ఘనత పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మీ మేడం, జోనల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పీడీ సుష్మా మేడం, పీఈటీ సుజాత మేడం, కోచ్ సతీష్తో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందడం ఎంతో గర్వకారణమని తెలిపారు. శ్రీలంకలో జరిగే ఏషియన్ పోటీల్లో కూడా ఆకుల అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశానికి పతకం తీసుకురావాలని ఆకాంక్షించారు.చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న ఆకుల అక్షిత చింతకుంట ప్రాంతానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వీవో సంఘం భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే







నీలగిరి వార్త.

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఘన పూర్ మండలంలో శనివారం పలు గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు మహిళా వీవో సంఘం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంఖు స్థాపన చేశారు.చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో చెల్పూర్, గొల్లపల్లి; ధర్మారావుపేటలో బసరాజ్‌పల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, నగరంపల్లి; సీతారాంపూర్‌లో కొండాపూర్, సీతారాంపూర్, అప్పాయిపల్లి; ఘనపూర్‌లో ఘనపూర్, బురకాయలగూడెం; గాంధీనగర్‌లో గాంధీనగర్, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే వెంకటేశ్వర్లపల్లి, అప్పాయిపల్లి గ్రామాల్లో వీవో సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు .గత పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితి ఉండేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. భూ సర్వే, రేషన్ కార్డులు తదితర కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.మహిళా సంఘాలను గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా వీవో సంఘాల భవన నిర్మాణాలతో పాటు వడ్డీ లేని రుణాలు, ఆర్థిక సహకారం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు, గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

నీలగిరి వార్త.

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ ఉ పీ.జీ కళాశాలలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. కే. గణేష్, అధ్యక్షతన తెలుగు విభాగాధిపతి డా.మురాడి శ్యామల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ గిడుగు,వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొద్దిమంది వరకే పరిమితమైన చదువును అందరికీ అందుబాటులోనికి తెచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని అన్నారు. భాషలెన్ని నేర్చుకున్నా భావోద్వేగాలను వ్యక్తం చేయడానికి మధురమైన తెలుగు భాషకు సాటేది లేదని అన్నారు.తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ మురాడి శ్యామల, మాట్లాడుతూ తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజేసిన మహనీయులు గిడుగు, అని అన్నారు. తెలుగు భాషా ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు తెలుగు మాధ్యమం అందుబాటులో రావాలని, ప్రభుత్వం జారీచేసే ఉత్తర్వులు, సమాచారం తెలుగులో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉమాకిరణ్, డా. కె. మాధవి, డా. పీ. స్వప్న , డా.రాజ కుమార్, డా. ఎంబాడి రవి, రవిందర్, డా.రవిప్రకాష్, డా.శ్రీనివాస్, రమేష్, సాయికుమార్, అరుణ్ కుమార్ , అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అల్ఫోర్స్‌లో క్రీడా పోటీలు

నీలగిరి వార్త.

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ క్రీడా పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రారంభించి, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా వాలీబాల్, ఫుట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు





క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుంది: హెచ్ఎం ఉమాదేవి

నీలగిరి వార్త.

తాండూర్ మండలంలోని అచలాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ధ్యాన్‌చంద్ క్రీడా ప్రస్థానం, దేశానికి ఆయన అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు ఉత్సాహభరితంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పిటి సాంబమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, సురేందర్, రాజ్యలక్ష్మి, విద్యార్థులు

మణుగూరు జెడ్పీటీసీ బరిలో గురిజాల గోపి...

కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం.. రేణుకా చౌదరి, బలరాం నాయక్ ఆశీస్సులు

ప్రజాసేవతో ప్రత్యేక గుర్తింపు.. అన్ని వర్గాలతో సన్నిహిత సంబంధాలు

నీలగిరి వార్త.

త్వరలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో మణుగూరు జెడ్పీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున సీనియర్ నాయకుడు, ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందిన గురిజాల గోపి పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు విశ్వ సనీ య సమాచారం.మాజీ కేంద్రమ చౌదరి ప్రధాన అనుచరుడిగా గురిజాల గోపికి కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌తోనూ సన్నిహిత సంబంధాలు ఉండటం ఆయనకు రాజకీయంగా కలిసొచ్చే అంశంగా పేర్కొంటున్నారు.

ఐదేళ్లుగా ప్రజా సేవలో...

గురిజాల గోపి గత ఐదేళ్లుగా మణుగూరు మండలంలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు అండగా నిలుస్తూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన అనుచరులు తెలిపారు. నిత్యావ సర సరుకులు, దుస్తులు, ఆర్థిక సహా యం అందించడంతో పాటు అవసర మైన వారికి వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు చేరువ య్యారని పేర్కొన్నారు.బీసీ నాయకుడిగా అన్ని వర్గాల ప్రజలతో సన్నిహితంగా మెలగడం, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత పరిచయాలు కలిగి ఉండటం ఆయనకు బలంగా మారిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

కార్యకర్తలను సమీకరించే సత్తా...

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ పట్ల విధేయతను చాటుకున్న గురిజాల గోపి.. అవసరమైన సమయంలో భారీగా ప్రజలు, కార్యకర్తలను పొందారని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. మండలంలోని పలు పంచాయతీల్లో ఆయనకు ఉన్న పరిచయాలు, వ్యక్తిగత సంబంధాలు జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీకి అనుకూలంగా మారే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు.ఈ నేపథ్యంలో పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్లయితే గురిజా ల గోపి అభ్యర్థిత్వం బలపడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు .రేణుకా, బలరాం నాయక్ ఆశీస్సులతో...





రేణుకా చౌదరి, ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆశీస్సులు

మని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

త్వరలో మణుగూరుకు రేణుకా, బలరాం నాయక్...

ఇదిలా ఉండగా మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ త్వరలో మణుగూరు మండలంలో పర్యటించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, స్థానిక శ్రేణులు గురిజాల గోపి ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.రేణుకా చౌదరి, బలరాం నాయక్ పర్యటనతో మణుగూరు కాంగ్రెస్ రాజకీయాల్లో మరింత జోష్ పెరిగే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. వారి పర్యటన అనంతరం జెడ్పీటీసీ అభ్యర్థిత్వంపై మరింత స్పష్టత వచ్చే

గంగాధరలో రాఖీ పండుగకు పోయిన ఇంటిలో దొంగ తనం

నీలగిరి వార్త.

కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రానికి చెందిన కనపర్తి మల్లికార్జున కుటుంబ సబ్యులతో కలిసి శుక్రవారం రాఖీ పండుగ జరుపుకొనుటకు కోరుట్ల వెళ్ళి తిరిగి శనివారం ఉదయం 11 గంటలకు వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తీసి ఉందని శుక్రవారం ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళము పగులగొట్టి ఇంటిలోగల 2 తులల బంగారు చైన్(ఒక్కొక్కటి తులం బరువు), 15 తులాల వెండి పట్టీలు మరియు బ్యాగ్ లో పెట్టిన కొంత నగదు, రూపాయలను ఎవరో గుర్తు తెలియని దొంగలు దోచుక పోయినట్లు కనపర్తి మల్లికార్జున ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వంశీకృష్ణ తెలిపారు.



ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

మేయర్ కొలగాని శ్రీనివాస్

నీలగిరి వార్త.

కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శనివారం మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన ప్రశాంత, సుహృద్భావ వాతావరణంలో విజయవంతంగా జరిగింది. సమావేశంలో అజెండాలోని అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించి సభ ఆమోదం తెలిపింది. కార్పొరేటర్లు తమ డివిజన్లలోని ప్రజా సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అవసరాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా చర్చించారు. నగర సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యమని మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గదర్శకత్వం, సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, నిధులను సమర్థవంతంగా వినియోగించి కరీంనగర్ నగరానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అడిషనల్ కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లా న్యాయమూర్తి జె. జీవన్ కుమార్.

నీలగిరి వార్త.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 వ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ జే.జీవన్ కుమార్ కోరారు. పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. రాజీపడదగిన క్రిమినల్, మోటార్ వాహన కేసులు మరియే ఇతర కేసులైన జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయని, పోలీసు అధికారులు తమవంతుగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడిషనల్ ఎస్.పి. ఏ.నరేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్, సి.ఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.



విద్యార్థుల ఫీజు బకాయిలపై బీజేపీ నిరసన..

సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం నేతల అరెస్ట్

నీలగిరి వార్త.

పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకోగా, సాయిని మల్లేశంతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు విద్యార్థులకు బీజేపీ అండగా నిలుస్తుందని, బకాయిల విడుదల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువమోర్చా, ఓబీసీ మోర్చా, ఎస్టీ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీస్ ఉద్యోగాల కోసం మైనారిటీ యువతకు ఉచిత కోచింగ్

ఎస్ఐ అభ్యర్థులకు పూర్తిగా ఉచితం.. కానిస్టేబుల్ అభ్యర్థులకు నామమాత్రపు ఫీజుతో శిక్షణ

నీలగిరి వార్త.

యువతను శక్తివంతం చేయడంతో పాటు పోలీసు శాఖలో మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచే లక్ష్యంతో జామాత్-ఎ-ఇస్లామీ హింద్ (జేఐహెచ్) కరీంనగర్ సిటీ ఆధ్వర్యంలో, అకాడమీ ఆఫ్ సక్సెస్ అండ్ అచీవ్‌మెంట్ సహకారంతో పోలీసు నియామక పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాన్ని ప్రకటించారు. సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్ఐ అభ్యర్థులకు పూర్తిగా ఉచితంగా కోచింగ్ అందించనుండగా, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు అందుబాటులో ఉండే విధంగా నామమాత్రపు ఫీజుతో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఏకాగ్రతతో చదువుకునేందుకు పూర్తి స్థాయి రెసిడెన్షియల్ కోచింగ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించి వారిని ఉద్యోగ సాధన దిశగా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నిర్వహించిన వ్యూహాత్మక సమావేశంలో పోలీసు శాఖతో పాటు ఇతర చట్ట అమలు విభాగాల్లో మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరంపై చర్చించారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జామాత్-ఎ-ఇస్లామీ హింద్ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో జామాత్-ఎ-ఇస్లామీ హింద్ కరీంనగర్ సిటీ అధ్యక్షుడు జనాబ్ సోహైబ్ అహ్మద్ ఖాన్, కన్వీనర్ జనాబ్ అజీజ్ మొహమ్మద్, వివిధ యూనిట్ల అధ్యక్షులు జనాబ్ ఖైరుద్దీన్, జనాబ్ సుభాన్ పాషా, జనాబ్ ముజమ్మిల్ ఇర్ఫాన్, జనాబ్ రఫీక్ అహ్మద్ తదితరులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న అర్హత కలిగిన మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త.

స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యానచంద్ జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమన్వయ కర్తలు వ్యాయామ ఉపాధ్యాయులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించి ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు రాష్ట్ర జాతీయ క్రీడాదినోత్సవ, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనుకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యారులు పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

నీలగిరి వార్త.

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ నిర్వహణ లోక్ అదాలత్ ఏర్పాట్లపై పోలీస్ ఉన్నతాధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి. రమాకాంత్ లోక్ అదాలత్‌లో భూతగాదా కేసులు పరిష్కరించుకునే అవకాశం రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులకు పరిష్కారం కుటుంబ, మోటారు వాహన ప్రమాద కేసుల పరిష్కారానికి అవకాశం బ్యాంకు కేసులు, ఇతర పెండింగ్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చు 'రాజీ మార్గమే రాజమార్గం' అన్న జడ్జి డి. రమాకాంత్ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం.. అప్పీల్ లేని తీర్పు సమయం, డబ్బు ఆదా చేసుకునే అవకాశం ఇరువర్గాలు రాజీ పడటం ద్వారా మానవ సంబంధాలు బలపడతాయి సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచన సమావేశంలో నసీం సుల్తానా, నిహారిక, శృతి దూత, ఎన్. శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు పోలీస్ ఉన్నతాధికారులు సైతం కోఆర్డినేషన్ మీటింగ్‌లో పాల్గొన్నారు



రామగుండంలో సూపర్ పవర్ రైళ్ళను నిలుపుదల చేయాలి.

రైల్వే మెంబెర్ అను మాస శ్రీనివాస్ వినతి పత్రం.

నీలగిరి వార్త.:

సికింద్రాబాద్ నుండి ఇన్స్పెక్షన్ భాగంలో వచ్చినటువంటి సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కి వరంగల్ కాజీపేట ఇన్స్పెక్షన్ భాగంలో జనరల్ మేనేజర్ కి రామగుండం రైల్వే స్టేషన్లో పలు సూపర్ సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలుపుదల చేయాలని అను మాస శ్రీనివాస్ జీన్స్ డివిజనల్ రైల్వే మెంబర్. వినతి పత్రం అందజేసినారు ట 1 ఊనవజీవన్ ఎక్స్ప్రెస్ ట2 ఊస్వర్ణ జయంతి ఎక్స్ప్రెస్ విశాఖపట్నం టు అజరత్ నిజాముద్దీన్ మరియు ట3 ఊమిలీనియం ఎక్స్ప్రెస్ ఎర్నాకులం టు అజరత్ నిజాముద్దీన్(4)గరీబ్రథ్ ఎక్స్ప్రెస్ (5) హిసారా టు తిరుపతి రైళ్లను నిలుపుదల చేయాలని అంతే కాకుండా సిర్పూర్ కాగల్ నుండి తిరుపతికి కొత్త రైలును ప్రవేశపెట్టాలని బల్లర్ష నుండి కాజీపేట ప్యాసింజర్ ను సికింద్రాబాద్ వరకు పొడిగించాలని జనరల్ మేనేజర్ ని కోరడం జరిగినది గతంలోపెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు శ్రీ గడ్డ వంశీకృష్ణ గారు కేంద్రా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు సికింద్రాబాద్ రైల్ నిలయంలో జనరల్ మేనేజర్ తో ఆ యొక్క అంశాలపై ఎంపీ గడ్డం వంశి కృష్ణ చర్చించడం జరిగినది ఆ యొక్క రైళ్ల నిలుపుదలకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నాడు వారికి సికింద్రాబాద్ డివిజన్ ప్రయాణికుల తరపున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు తెలుపుతున్నాము



" సర్ "ప్రక్రియ వేగవంతం చేయాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

నీలగిరి వార్త.

ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంగం కార్యాలయం నుండి సర్ ప్రక్రియపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఎ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్ ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువులోగా విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందచేసి సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై ప్రతి రోజు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఇట్టి ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఓటరులకు ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓలకు శిక్షణ ఇవ్వాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పారదర్శకమైన తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను సకాలంలో. పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియపై మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలిస్ ఓటర్లుకు నోటీసులు జారీపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామని తెలిపారు. జిల్లాలో 11,739 మంది మ్యాపింగ్ కాని ఓటర్లు, 20,685 మంది అనామలీస్ ఓటర్లు మొత్తం 32,424 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రక్రియ పూర్తి చేసేందుకు తహసీల్దార్లు, ఎంపిడిఓలు ద్వారా నోటీసులు జారీ చేసి, వారం రోజుల్లో విచారణ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రతి మండలంలో ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్‌ను అదనపు ఏఈఆర్ఓలుగా నియమించినట్లు తెలిపారు. నోటీసులు జారీ చేసిన ఓటర్లు నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరై ఎన్నికల సంగం ఆదేశాల ధ్రువీకరణ ఆధారాలను సమర్పించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూతు సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేసేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

